**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 10.01.2026** **సమయం : 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం గుజరాత్ లో నిర్వహించే సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో పాల్గొంటారు.
2. శాంతి భద్రతలు మెరుగ్గా ఉన్న రాష్ట్రం పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
3. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషిస్తారని కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ అన్నారు.
4. క్రికెట్‌లో, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఈరోజు నవీ ముంబైలో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ యూపీ వారియర్స్ పై 10 పరుగుల తేడాతో విజయం సాధించింది.

...............................................................

**PM-GUJARAT VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడు రోజుల గుజరాత్ పర్యటన నిమిత్తం ఈ సాయంత్రం సోమనాథ్ కు చేరుకున్నారు. గుజరాత్ లోని ప్రభాస్ పఠాన్ లో నిర్వహించే సోమనాథ్ స్వాభిమాన పర్వ్ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొంటారు. వెయ్యి ఏళ్ళ క్రితం మహ్మద్ గజిని సోమనాథ్ ఆలయంపై చేసిన దాడికి గుర్తుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భంతో ఈ

వేడుకలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమనాథ్ ఆలయంలో ఓంకార మంత్ర జపంలో  పాల్గొంటారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహించే డ్రోన్ షో ను ప్రధానమంత్రి వీక్షిస్తారు. రేపు రాజ్‌కోట్, అహ్మదాబాద్, గాంధీనగర్ లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సమీక్షా సమావేశాల్లో మోదీ పాల్గొంటారు.. రేపు జరిగే శౌర్య యాత్రలో కూడా నరేంద్రమోదీ పాల్గొంటారు. ఈ యాత్ర సోమనాథ్ ఆలయ రక్షణకు శతాబ్దాలుగా ప్రాణాలు అర్పించిన వీర యోధులను స్మరించేందుకు నిర్వహిస్తారు. సోమనాథ్ స్వాభిమాన పర్వ్ ను పురస్కరించుకుని నిర్వహించే సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. అనంతరం రాజ్‌కోట్ లోని మార్వాడీ విశ్వ విద్యాలయంలో కచ్, సౌరాష్ట్ర ప్రాంతాల కోసం నిర్వహిస్తున్న వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. వాణిజ్య ప్రదర్శన, ఎగ్జిబిషన్‌ను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

సోమవారం రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిచ్ మెర్జ్ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అనంతరం ఇరువురు నేతలు కలిసి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించి, అంతర్జాతీయ గాలిపటాల పండుగలో పాల్గొంటారు.

.........**NSD**

**SHAH-APPOINTMENTS-RAJASTHAN**

ఏ రాష్ట్రం అభివృద్ధి లోనైనా శాంతి భద్రతలు కీలకపాత్ర పోషిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. శాంతి భద్రతలు  మెరుగ్గా ఉన్న రాష్ట్రం పెట్టుబడులకు గమ్యంగా ఉంటుందని అమిత్ షా చెప్పారు. జైపూర్ లో ఈ మధ్యాహ్నం పోలీస్ సిబ్బంది నియామక కార్యక్రమంలో హోం మంత్రి ప్రసంగిస్తూ.... అనేక సవాళ్ళు ఉన్నప్పటికీ, రాజస్థాన్ ప్రభుత్వం శాంతి భద్రతల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఫలితంగా రాష్ట్రం ఈ రోజు పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా అవతరించిందని అన్నారు. రాజస్థాన్ కు మెరుగైన భవిష్యత్తు ఉందని అమిత్ షా చెప్పారు. సిఫార్సులకు అతీతంగా, అవినీతిరహిత, పూర్తి పారదర్శకత ఎంపిక విధానంతో యువతకు ఉద్యోగాలు కల్పించినప్పుడు రాష్ట్రం పురోగమిస్తోందని హోం మంత్రి అన్నారు.

**అమిత్ షా బైట్ TRANSPARENCY...............**

ఈ కార్యక్రమంలో హోం మంత్రి కొత్తగా ఎంపికైన 10 వేల మంది పోలీసు కానిస్టేబుల్స్ కు నియామక పత్రాలు అందజేశారు.

**......NSD**

**AMIT SHAH**

కాగా అంతకుముందు ఈ రోజు జోద్పూర్ లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.... ప్రపంచ శక్తి కేంద్రంగా భారత అభివృద్ధి చెందేందుకు స్వావలంబన కీలకమనిఅన్నారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం దేశాన్ని స్వయం సమృద్ధిగా, స్వావలంబనగా మారుస్తుందని అన్నారు.

**.........NSD**

**MANDAVIYA- YOUNG LEADERS DIALOGUE:**

మనదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో దేశంలోని యువత కీలక పాత్ర పోషిస్తారని కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ ఈరోజు చెప్పారు. న్యూఢిల్లీలో ఈరోజు వికసిత్ భారత్ యువ నాయకుల చర్చ వేదిక ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ... ఈ డైలాగ్ ద్వారా యువ నాయకులు సాంకేతిక పరిజ్ఞానం, ఔత్సాహిక పారిశ్రామిక నైపుణ్యాలు, పరిపాలన, సుస్థిరత్వం, సామాజిక అభివృద్ధి వంటి రంగాల్లో పరిష్కారాలను తెలియజేసేందుకు ఒక వేదిక అందుబాటులోకి వచ్చిందని చెప్పారు.2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం కోసం యువజనుల్లో సృజనాత్మకతను, ప్రతిభను గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఒక ప్రక్రియని అని అన్నారు. నిన్న ప్రారంభమైన ఈ మూడు రోజుల కార్యక్రమం ఈనెల 12వ తేదీన ముగుస్తుంది. భవిష్యత్తులో అభివృద్ధి చెందిన భారతదేశంలో నాయకుడిగా నిలిచేందుకు నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని యువత పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

**బైట్ ...................**

**NSD**

**DELHI WORLD BOOK FAIR**

53వ ఎడిషన్ వరల్డ్ బుక్ ఫెయిర్ 2026 ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ పుస్తక ప్రదర్శనలో 35 దేశాలకు చెందిన తొమ్మిది వేల మంది ప్రచురణకర్తలకు పాల్గొంటున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తరతరాలకు జ్ఞానాన్ని అందజేసే వారధులు పుస్తకాలు అని అభివర్ణించారు. నాగరికత అంశాలను తెలుపడంలో , సమాజానికి దిశా నిర్దేశం చేయడంలో పుస్తకాలు కీలకమని అని అన్నారు. కాగా భారత సైనిక చరిత్ర- శౌర్యం, జ్ఞానం అనే ఇతివృత్తంతో ఈ ఏడాది ప్రపంచ పుస్తక ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

**..........NSD**

**KERALA CHIEF JUSTICE**

కేరళ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ soumen sen ప్రమాణస్వీకారం చేశారు. కేరళ లోక్ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాధ్ arlekar ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్, స్పీకర్ shamseer, తిరువనంతపురం మేయర్ వి.వి రాజేష్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు..

**..........NSD**

**HARDEEP SINGH**

మహిళల అభివృద్ధి కంటే తమ ప్రభుత్వం మహిళల నేతృత్వంలోని అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని బిజెపి సీనియర్ నాయకుడు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. కోయంబత్తూర్ లో ఈరోజు రాష్ట్ర బిజెపి కార్యాలయం నిర్వహించిన ప్రొఫెషనల్ కనెక్ట్ లో ఆయన

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... దేశం 7.5 వృద్ధిని సాధిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలకు ప్రయోజనం చేకూర్చే అనేక పథకలను తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కూడా చెప్పారు. Ethanol , హరిత హైడ్రోజన్ ఉత్పత్తిని పెంచే మార్గాలపై ప్రభుత్వం అన్వేషిస్తుందని కూడా మంత్రి పేర్కొన్నారు.

**..........NSD**

**CJI TECHNOLOGY**

నేరాల ప్రభావం మారుతున్నందున, న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వేగంగా వినియోగిస్తున్న నేపథ్యంలో న్యాయవాదులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అవలంబించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్ట్ సూర్యకాంత్ చెప్పారు. నిన్న లోక్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ లో హన్సి బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి... న్యాయ అధికారులు, న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుండడంతో విదేశీ పెట్టుబడులు, వాణిజ్య సంబంధాలు పెరుగుతున్నాయని తెలిపారు.

**..........NSD**

**PARLIAMENT BUDGET SESSION**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు న్యూ ఢిల్లీలో అన్ని ఆర్థిక మంత్రులతో ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఇతర సహాయ మంత్రులు పాల్గొన్నారు. కాగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 28 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగుతాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా పోస్ట్ లో ఈ విషయం తెలియచేస్తూ, బడ్జెట్ సమావేశాల

మొదటి దశ ఫిబ్రవరి 13తో ముగుస్తుందని చెప్పారు. పార్లమెంట్ రెండో విడత సమావేశాల కోసం మార్చి 9న మళ్లీ సమావేశమవుతుందని ఆయన తెలిపారు.

**......NSD**

**REV. CRICKET -WPL – TARGET**

క్రికెట్‌లో, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఈరోజు నవీ ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ యూపీ వారియర్స్ పై 10 పరుగుల తేడాతో విజయం సాధించింది.  తొలుత బ్యాంటింగ్ చేపట్టిన గుజరాత్ జెయింట్స్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. లక్ష్య చేదనలో యూపీ వారియర్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు మాత్రమే చేసింది.

**......NSD**

**IMD WEATHER**

ఈరోజు రాజస్థాన్, తమిళనాడు పొదుచ్చేరి, కరాకెల్లో దట్టమైన పొగ మంచు కమ్ముకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ  తెలియజేస్తూ ... ఆరెంజ్ హెచ్చరిక జారి చేసింది. హిమాచల్ ప్రదేశ్ ,ఉత్తరాఖండ్ హర్యానా, చండీగఢ్ ,ఢిల్లీ మధ్యప్రదేశ్,  బీహార్, పశ్చిమ బెంగాల్ ఈశాన్య ప్రాంతాల్లో కూడా ఈ నెల 13వ తేదీ వరకు పొగ మంచు వాతావరణం ఏర్పడుతుందని IMD  పేర్కొంది.

**......NSD**

**SANT::KAVITA EP-I**
**10.01.2026**
**SHAH-APPOINTMENTS-RAJASTHAN**

Union Home and Cooperation Minister Amit Shah has said that the law and order plays a vital role in the development of any state. He said that states with better law and order always attract greater investor interest. Addressing a constable appointment Ceremony in Jaipur this afternoon, Mr. Shah said that despite several challenges, the Rajasthan government has given special attention to law and order and as a result,

the state has now emerged as a preferred destination for investors. He said Rajasthan's future is bright. The Home Minister said that a state progresses when young people are given jobs without recommendation, without corruption, and through a fully transparent selection system. He added that recruitment must be corruption-free and fair. Mr. Shah said that the Bhajanlal-led government has freed the youth of Rajasthan from the menace of paper leaks.

**(S/B - AMIT SHAH)**

Highlighting the features of the new Bharatiya Nyaya Sanhita, he said that once fully implemented, cases will be heard up to the Supreme Court within three years of registration of FIR. He said, this will end the long-standing practice of repeated adjournments.

**(S/B - AMIT SHAH)**

Speaking on the occasion, Chief Minister Bhajanlal Sharma said that his government is committed to the modernization of the police force. During the programme, the Home Minister handed over appointment letters to ten thousand newly recruited constables of the Rajasthan Police.

**<>DR. JITENDRA DWIVEDI/ JAIPUR/ MAIL/ 1725 HRS**

**SANT:: SUSHMAA EP-I**
**10.01.2026**
**EVE. PM-MODI-SOMNATH**

Prime Minister Narendra Modi, who is on a three-day visit to Gujarat, **has reached Somnath**. He is scheduled to participate in the Somnath Swabhiman Parv' being celebrated at Prabhas Patan in the state. The event marks 1,000 years since the invasion of the temple in 1026 and 75 years since its post-independence restoration in 1951. The Prime Minister will take part in the 'Omkar Jap' at the temple premises. Following the prayers, a breathtaking drone show will be held over the skies of Prabhas Patan.

Tomorrow, the Prime Minister is scheduled to participate in the Shorya Yatra and offer prayers to Somnath Mahadev. Thereafter he will address a public function in Somnath tomorrow. He will then travel to Rajkot to inaugurate the Vibrant Gujarat Regional Conference.

**APARNA KHUNT/AHMEDABAD /MAIL/1806**

**SANT EP-I**
**10.01.2026**
**FM-PRE-BUDGET MEETING**